తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రఘం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
2 ఆగస్టు 2025
సంపుటి : 349
సంచిక : 2
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## మరోసారి సుంకాలతో విరుచుకుపడిన ట్రంప్..

- 70కిపైగా దేశాలపై పెరిగిన టారీఫ్‌లు

వాషింగ్టన్

ప్రపంచ దేశాలపై సుంకాలతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి విరుచుకుపడ్డారు. 70కిపైగా దేశాలపై ఉన్న పరస్పర సుంకాలను 10 శాతం నుంచి 41 శాతం వరకు పెంచారు. ఈ మేరకు కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకాలు చేశారు. కెనడాపై ఇప్పటివరకు 25 శాతంగా ఉన్న టారీఫ్‌లను 35 శాతానికి పెంచారు. ఇక భారత్‌పై 25 సుంకాలు విధిస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించిన ట్రంప్.. అత్యధికంగా సిరియాపై 41 శాతం సుంకాలు విధించారు. వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో యూరోపియన్ యూనియన్‌కు సుంకాల విషయంలో కొంత వెసులుబాటు కల్పించారు. 15 శాతం కంటే ఎక్కువ సుంకాల రేట్లు ఉన్న వస్తువులకు కొత్త టారీఫ్‌ల నుంచి

-మిగతా 2 లో



## సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులది
# అగ్రభాగం



- అధికారంలో ఉన్నవారిని దించడంలోనూ ముందుంటారు
- వంటకంలో ఉప్పు లాంటి వారు...వారు లేకుంటే రాజకీయాలు లేవు
- దిగజారుతున్న జర్నలిజం విలువలు...సోషల్ డియా పేరుతో అరాచకాలు
- నవ తెలంగాణ దశమ వార్షికోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,

ప్రజాసమస్యలపైపోరాటంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని, వారిది రాజీలేనిపోరాటమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అధికారంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారో లేదో విశ్లేషించలేను కానీ, అధికారంలో ఉన్నవారిని దించడానికి మాత్రం పనికొస్తారని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన నవ తెలంగాణ దశమ వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. తప్పు చేసేవాళ్లను గద్దె

-మిగతా 2 లో



## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

- 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ
- నామినేషన్లు దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ
- సెప్టెంబర్ 9న ఎన్నిక...అదేరోజు ఫలితం ప్రకటన

న్యూఢిల్లీ,

: జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ పక్రియ అనివార్యమైంది. పార్లమెంటు- వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది.

-మిగతా 2 లో



## మా దగ్గర ఆటంబాంబు లాంటి ఆధారాలున్నాయి..

- ఈసీ పై విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు

న్యూఢిల్లీ,

భారత ఎన్నికల సంఘం పై లోక్‌సభ లో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి విరుచుకుపడ్డారు. బీజేపీ కోసం ఎన్నికల సంఘం ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు. ఆ విషయాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని చెప్పారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఈసీ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టింది. దానికి సంబంధించి ఇవాళ ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసింది. అయితే ఈ సవరణను ముందు నుంచీ వ్యతిరేకిస్తున్న రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రస్థాయి నుంచి ఓట్ల చౌర్యం జరుగుతోందని తాము ఎప్పటినుంచో అనుమానిస్తున్నామన్నారు.మధ్యప్రదేశ్, మహారాష్ట్రతోపాటు లోక్‌సభ ఎన్నికల్లోనూ

-మిగతా 2 లో

## తెలంగాణలో రేషన్ కార్డుల పండుగ

### ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మల ఇళ్లు

- వీటిపై బీఆర్ఎస్ నేతలో చర్చకు సిద్ధం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



హైదరాబాద్,

తెలంగాణలో ఇప్పుడు రేషన్ కార్డుల పండుగ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఉచిత బస్సులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని సంతోషం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనూ 3,500 ఇళ్లు

-మిగతా 2 లో



## జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డుల ప్రకటన

- ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కి అవార్డు
- ఉత్తమ నటులుగా షారుక్ ఖాన్, విక్రాంత్ మస్సే
- ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ
- ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి
- బలగం పాటకు ఉత్తమ గేయరచయిత అవార్డు

న్యూఢిల్లీ,

2023 సంవత్సరానికి సంబంధించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డులను కేంద్రం ప్రకటించింది. ఈ అవార్డుల జ్యూరీ కమిటీ- శుక్రవారం కేంద్ర సమాచారం, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు నివేదికను అందజేసింది. మొత్తం 15 విభాగాల్లో అవార్డులను జ్యూరీ ఈ సందర్భంగా ప్రకటించింది. ఇక జాతీయ ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కు అవార్డు దక్కింది. జాతీయ ఉత్తమ నటుడి అవార్డును ఇద్దరు నటులు పంచుకోవడం విశేషం. షారుక్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే (12క్లాస్ ఫెయిల్)లు ఉత్తమ నటుడి అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ (మిస్సెస్ ఛటర్జీ

మిగతా 2 లో

## రష్యాతో చమురు బేరం కొనసాగుతుంది



- భారత్ తన వాణిజ్య అవసరాల మేరకు నడుచుకుంటుంది
- ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో విదేశాంగ ప్రతినిధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ,

భారత్‌పై 25 శాతం దిగుమతి సుంకాలు విధించడంతో పాటు- రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై భారత్ ఆచితూచి స్పందించింది. ఆ రెండు దేశాలు పతనమైన ఆర్థిక వ్యవస్థలంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై చెప్పడానికి

-మిగతా 2 లో

## మోసం, దగా, నయవంచనకు మరో పేరు కాంగ్రెస్

- అటు ప్రజలను, ఇటు న్యాయస్థానాలను మోసం అంతరించి పోయాయని అనుకున్న రాబందులు కాంగ్రెస్
- నేతల రూపంలో తెలంగాణ ప్రజలను పీక్కుతింటున్నారు



హైదరాబాద్

కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అన్న నిజం ఫార్మా సిటీ భూముల వ్యవహారంతో మరోసారి తెలిసిందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అధికారంలోకి వస్తే ఫార్మా సిటీని రద్దుచేసి భూములను తిరిగి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇతర అవసరాలకు వాటిని మళ్లించడం అత్యంత నీచమైన చర్య అని మండిపడ్డారు. అధికారం ఉందన్న

-మిగతా 2 లో



## సీఎం రేవంత్‌కు కాళేశ్వరం నివేదిక

- అందచేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి


హైదరాబాద్

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కి కాళేశ్వరం కమిషన్ నివేదిక అందింది. శుక్రవారం దీనిని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వయంగా అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. సంబంధిత నివేదికను గురువారం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు ఆయన అందజేశారు. శుక్రవారం ఆ నివేదిక సీఎంకు చేరింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌తో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై వీరంతా చర్చించారు.

-మిగతా 2 లో

## సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

- బనకచర్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా
- ఇదేమీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదని గుర్తుంచుకో
- నదీజలాల కేటాయింపులు తెలిసి మాట్లాడాలి
- కాళేశ్వరంను అడ్డుకోవడానికి చంద్రబాబు లేఖలు రాసారు
- లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



హైదరాబాద్,

సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్ఎస్ నేత, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై

-మిగతా 2 లో

జాతీయ దిన పత్రిక తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463 ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులది అగ్రభాగం

(మొదటి తరువాయి)

దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని.. రాజకీయాల్లోకి వచ్చినప్పుడే నిర్ణయించుకున్నానని ఈ సందర్భంగా సిఎం అన్నారు. కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు. ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలు ఉపయోగపడ్డాయి. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే.. ఆనాడు విద్యుత్ ఉద్యమాలను లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లింది కమ్యూనిస్టు సోదరులని నమ్ముతున్నానని అన్నారు.. 2023లో మేము అధికారంలోకి రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వీరభద్రం చేసిన పాదయాత్రలు, పోరాటాలు కారణం కావొచ్చన్నారు. ప్రజా పాలనను కొనసాగించడానికి కూడా మీ సహకారం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదిలావుంటే సీసీనియర్ పాత్రికేయులు రాసిన విశ్లేషణలు మాకెంతో ఉపయోగపడతాయని తెలిపారు. వార్తా కథనాలను నిశితంగా గమనిస్తూ ఉంటానని అన్నారు. పరిపాలనపై పట్టు సాధించాలంటే విశ్లేషణలు చదవాలని, అన్ని అంశాలు ఒకే చోట క్రోడీకరించి విశ్లేషణలు రాయడం ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. అయితే జర్నలిజం విలువలు దిగజారుతున్నాయని, ఇప్పుడు ప్రతి ఒక్కరు జర్నలిస్టుగా కనిపిస్తున్నారని అన్నారు. ఇందులో ఎవరు ఏమిటో మీరే చెప్పాలన్నారు. జర్నలిజం డెఫినేషన్ మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జర్నలిజం వృత్తిలో ఉన్నవాళ్లు తమ బాధ్యతను మరవకూడదన్నారు. సోషల్ మీడియా పేరుతో జర్నలిజంలోకి వస్తున్నా వారి విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా జర్నలిస్టులను వేరే చేయాలని.. వాళ్లను వేరుగా కూర్చోబెట్టాలని పాత్రికేయులకు సీఎం విజ్ఞప్తి చేశారు. వాళ్లు, మీరు ఒక్కటి కాదన్న భావనను ప్రజలకు కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. ఈ రోజు మీడియా, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ఎవరు పడితే వాడు జర్నలిస్ట్ అని గొప్పలు చెప్పుకుంటున్నారు. పెన్ను పేపర్ ఇస్తే ఏబీసీడీలు కూడా రాయలేని వారు కూడా నేను జర్నలిస్ట్‌ని అంటారన్నారు. ఏం జర్నలిస్ట్ అని అడిగితే సోషల్ మీడియా జర్నలిస్ట్ అంటున్నారు. పేరు పక్కనే జర్నలిస్ట్ అని పెట్టుకుంటారు అదేదో వాళ్ల ఇంటిపేరు అయినట్టు- అంటూ వ్యాఖ్యానించారు. వాళ్ల తాతలు, ముత్తాతల నుంచి జర్నలిజంలోనే పుట్టి పెరిగినట్టు. జర్నలిస్ట్ ఎల్లయ్య, జర్నలిస్ట్ పుల్లయ్యా అని పెట్టుకుంటున్నారు.

# తెలంగాణలో రేషన్ కార్డుల పండుగ

(మొదటి తరువాయి)

ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొత్తగా 5500 రేషన్ కార్డులు ఇస్తున్నామని నొక్కిచెప్పారు. ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు చర్చకు సిద్ధమా అని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. రేషన్ కార్డుల్లో అర్హులు ఉంటే లబ్ధిదారులందరికీ అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. రేషన్ కార్డుల్లో 2,30,000 మంది నూతన పేర్లు చేర్చామని చెప్పుకొచ్చారు. రేషన్ కార్డులు రాని పేదలు దరఖాస్తు చేసుకుంటే పార్టీలకు అతీతంగా అందజేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రోడ్లు, విద్యుత్, ఇతర సమస్యలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. 56941 రేషన్ కార్డులు ఉంటే 2లక్షల మందికి సన్నబియ్యం అందజేస్తున్నామని ప్రకటించారు. అభివృద్ధి పనుల్లో తమ ప్రభుత్వం రాజకీయం చేయదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రేషన్ కార్డుల పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన, కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, దేదీప్య, రాజ్‌కుమార్ పటేల్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 11 ఏళ్ల తర్వాత తొలిసారిగా ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులను అందజేసిందని ప్రకటించారు గత కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించలేదని.. తమ ప్రభుత్వంలో రేషన్ కార్డుల కోసం ప్రజల ఎదురుచూపులకు తెరపడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సభలో వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృతంలోని తెలంగాణ ప్రభుత్వం సుమారు 6 లక్షల పై చిలుకు కార్డులను అందజేశామని తెలిపారు. దేదీప్య మాట్లాడుతుండగా మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డు తగిలారు. అప్పుడు మీ ప్రభుత్వం చేసిన ప్రతి విషయం ప్రజలు గమనించారని అన్నారు. అనంతరం దేదీప్య మాట్లాడిన తర్వాత ఆక్వా చైర్మన్ రాఘవరెడ్డి గత కేసీఆర్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఆ సమయంలో దేదీప్య మాట్లాడేందుకు ప్రయత్నించగా చాల్లే అమ్మ కూర్చో అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. పేదలకు నిజమైన సేవ చేసే పార్టీ కాంగ్రెస్ అని ఉద్ఘాటించారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణలో భారీ సంఖ్యలో రేషన్ కార్డులను తమ ప్రభుత్వం అందజేస్తోందని ఆక్వా చైర్మన్ రాఘవరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశం అనంతరం వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మీడియాతో మాట్లాడారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాజకీయ సభగా నిర్వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తులను సభపై కూర్చోబెట్టారని మండిపడ్డారు. గత కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీ-లు ఇస్తామని గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమైందని ధ్వజమెత్తారు కార్పొరేటర్ దేదీప్య. ఉచిత కరెంటు-, గ్యాస్ పథకం సరిగా అమలు కావడం లేదని కార్పొరేటర్ దేదీప్య విమర్శించారు. ఇప్పటికైనా గత ప్రభుత్వాలను విమర్శించడం మాని ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబంలో కేసీఆర్ ఎవరికీ సీటు- కేటాయించిన బీఆర్ఎస్ శ్రేణులంతా కలిసి పనిచేస్తామని ఉద్ఘాటించారు. ఉప ఎన్నికలో సీటు- ఆశిస్తున్నారా అని మీడియా ప్రతినిధులు అడిగిన సమాధానానికి బదులుగా పార్టీ సీటు- కేటాయిస్తే బరిలో ఉండేందుకు తాను సిద్ధమని ప్రకటించారు. అదే సమయంలో పార్టీ తరఫున ఎవరికీ సీటు-కేటాయించిన పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని దేదీప్య పేర్కొన్నారు.

# జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డుల ప్రకటన

(మొదటి తరువాయి)

వర్సెస్ నార్వే – హిందీ) అవార్డుకు ఎంపికైంది. ఉత్తమ దర్శకుడి అవార్డు 'ది కేరళ స్టోరీ' డైరెక్టర్ సుదీప్తో సేన్‌ను వరించింది. జాతీయ అవార్డుల్లో తెలుగు సినిమా సత్తా చాటింది. ఉత్తమ తెలుగు చిత్రంగా ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి'కి అవార్డు దక్కడం విశేషం. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ)లో హన్-మాన్ చిత్రం అవార్డు అందుకోగా.. ఉత్తమ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ (బలగం) అవార్డు దక్కించుకున్నాడు. ఇక హన్-మాన్ చిత్రానికి యాక్షన్ డైరెక్టర్స్‌గా నందు, పృథ్వీ పని చేశారు. బలగం సినిమాలోని ఊరు పల్లెటూరు సాంగ్‌కు జాతీయ అవార్డు దక్కింది. ఇక ఉత్తమ స్క్రీన్ ప్లే అవార్డును సాయి రాజేశ్ , నీలమ్ (బేబీ తెలుగు), రామ్ కుమార్, బాలకృష్ణన్ (పార్కింగ్ – తమిళం) అందుకున్నారు. ఉత్తమ నేపథ్య గాయకుడు పీవీయన్‌యస్ రోహిత్ (బేబీ), ఉత్తమ బాలనటుడు/నటి అవార్డును సుకృతి వేణి (సుకుమార్ కుమార్తె – గాంధీ తాత చెట్టు- – తెలుగు), కబీర్ కందరే (జిప్సీ మరాఠీ), త్రిష, శ్రీనివాస్, భార్గవ్ (నాల్ 2- మరాఠీ) అందుకోవడం విశేషం. భగవంత్ కేసరి' అవార్డు దక్కించుకుంది. ఆ చిత్రంలో హీరోగా నటించిన నందమూరి బాలకృష్ణ ఈ పురస్కారంపై స్పందించారు. భగవంత్ కేసరి' 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికవడం ఎంతో గర్వకారణం. ఈ గౌరవం మా చిత్ర బృందానికే చెందుతుంది. నిర్మాతలు సాహు గారపాటి, హరీశ్ పెద్ది, ఈ కథను అద్భుతంగా ఆవిష్కరించిన దర్శకుడు అనిల్ రావిపూడి, నటులు, సాంకేతిక నిపుణులు.. ఇలా అందరి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైంది. జాతీయ అవార్డుల జ్యూరీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఇతర విజేతలకు అభినందనలు. వారి ప్రతిభ భారతీయ సినీ రంగాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది. ఈ గుర్తింపు మాకు మరింత స్ఫూర్తినిస్తూ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల హృదయాలను తాకే శక్తిమంతమైన కథలను అందించాలన్న మా తపనను రెట్టింపు చేస్తోందని పేర్కొన్నారు. మా సినిమా 'హను-మాన్' రెండు కేటగిరీల్లో (యానిమేషన్- వీఎఫ్ఎక్స్, యాక్షన్ కొరియోగ్రఫీ) అవార్డులు దక్కించుకోవడం ఆనందంగా ఉంది. వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ వెంకట్‌కుమార్, స్టంట్ మాస్టర్స్ నందు, పృథ్వీలకు శుభాకాంక్షలు అంటూ దర్శకుడు ప్రశాంత్ వర్మ తెలిపారు.

## మోసం, దగా, నయవంచనకు మరో పేరు కాంగ్రెస్

(మొదటి తరువాయి)

అహంకారంతో ప్రజల అనుమతి లేకుండా భూముల సర్వే జరపాలనుకోవడం ఫాసిస్టు చర్య అన్నారు. మా భూములు మాగ్గావాలె అని మర్లవడ్డ రైతులపై అక్రమ కేసులు పెడుతున్న రేవంత్ రాక్షసత్వాన్ని అడ్డుకుంటామన్నారు.ఫార్మా రైతులను నిలువునా ముంచి అనుముల అన్నదమ్ముల కోసమే ఫ్యూచర్ సిటీని రేవంత్ రెడ్డి నిర్మిస్తున్నాడని కేటీఆర్ విమర్శించారు. అడుగడుగునా అన్నదాతలు మర్లవడుతున్నా, ఏకంగా ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడిస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుద్ధి రావడం లేదన్నారు. చట్టప్రకారం భూములను తిరిగి పొందే హక్కు ఉన్న రైతులతో ప్రభుత్వం ఎందుకు చర్చించడం లేదని ప్రశ్నించారు. ఓవైపు ఫార్మా సిటీ రద్దు చేస్తున్నట్టు ప్రకటించి, మరోవైపు కొనసాగిస్తామని హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన రేవంత్ ప్రభుత్వం, అటు ప్రజలను, ఇటు న్యాయస్థానాలను మోసం చేసిందన్నారు. ఫార్మా సిటీ రద్దైతే తమ భూములు తిరిగి వస్తాయని ఆశపడ్డ రైతుల నోట్లో మట్టికొడుతున్న రేవంత్ రెడ్డికి కర్రుగాల్చి వాతపెట్టేందుకు అన్నదాతలు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్ హెచ్చరించారు. లగచర్ల గిరిజన రైతుల భూములు, కంచె గచ్చిబౌలి అటవీ భూములు, అనుముల బ్రదర్స్ కోసం ఇప్పుడు ఫార్మాసిటీ అన్నదాతల భూములను చెరబట్టే పన్నాగాల దాకా.. రేవంత్ పాపాల పుట్ట రోజురోజుకూ పెరిగిపోతూనే ఉందన్నారు కేటీఆర్. అబద్ధపు హామీలి ఇవ్వడం, యథేచ్ఛగా చట్టాలను ఉల్లంఘించడం, ప్రశ్నించిన వారిని వేధించడం, సిగ్గులేకుండా భూ కబ్జాలు చేయడమే మూల స్తంభాలుగా రేవంత్ ప్రభుత్వ పాలన నడుస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. అంతరించి పోయాయని అనుకున్న రాబందులు కాంగ్రెస్ నేతల రూపంలో తెలంగాణ ప్రజలను పీక్కుతింటున్నాయని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

## సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

(మొదటి తరువాయి)

తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గురువారం నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. కనబడుతలేదా అంటున్నాడు. అధికారం ఉంది కదా.. మందబలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతదనుకుంటే పొరపాటని అన్నారు. మిగులు జలాలు సముంద్రంలో కలుస్తున్నాయి అంటున్నారు కదా.. ఒక వేళ నీళ్లు ఉన్నదే నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమిషన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పంపింది. గోదావరి రివర్ మేనేజమెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిరస్కరించింది. నీళ్లు ఉన్నది నిజమైతే నాలుగు కేంద్ర సంస్థలు బనచర్లకు ఎందుకు తిరస్కరించాయో లోకేశ్ సమాధానం చెప్పాలి. గోదావరిలో తెలంగాణ వాటా ఎంత..? ఏపీ వాటా ఎంతో సమాధానం చెప్పాలని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు పొక్క కొట్టి తీసుకుపోతున్నామా..? పొక్క కొట్టేందుకు ఇది ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టా..? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టా..? ఇది ఏమైనా ఉమ్మడి ఆంధ్రప్రదేశా..? కాళేశ్వరం ఒక లిఫ్ట్ ఇరిగేష్ ప్రాజెక్టు.. దీనికి పొక్క కొట్టుడు, చిల్లు కొట్టు-డు ఉండదు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఈనాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకోవడం వల్ల మీరు ఆడిందే ఆట పాడిందే పాట.. పోతిరెడ్డి పాడుకు పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయారు.. ఈనాటి కాంగ్రెస్ నాయకుల మౌనం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. కానీ ఇక్కడున్నది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంగా ఉంది. ఇష్టమొచ్చినట్టు- పొక్క కొడుతాం అంటే చూసుకుంటూ ఊరుకోం అని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు.

## మరోసారి సుంకాలతో విరుచుకుపడిన ట్రంప్..

(మొదటి తరువాయి)

మినహాయింపునిచ్చారు.
పరస్పర సుంకాలు ఏ దేశంపై ఎంతంటే..
41 శాతం- సిరియా
40 శాతం- లావోస్, మయన్మార్
39 శాతం- స్విట్జర్లాండ్
35 శాతం- ఇరాక్, సెర్బియా
30 శాతం- అల్జీరియా, బోస్నియా, హెర్జ్‌గోవినా , లిబియా, దక్షిణాఫ్రికా
25 శాతం- భారత్, బ్రూనై, కజక్‌స్థాన్, మాల్డోవా, టునీషియా
20 శాతం- బంగ్లాదేశ్, శ్రీలంక, తైవాన్, వియత్నామ్
19 శాతం- పాకిస్థాన్, మలేషియా, ఇండోనేషియా, కంబోడియా, ఫిప్పీన్స్, థాయ్‌లాండ్
18 శాతం- నికరాగువా
15 శాతం- ఇజ్రాయెల్, జపాన్, టర్కీ, నైజీరియా, ఘనా, పలు ఇతర దేశాలు
10 శాతం- బ్రెజిల్, యూకే, ఫ్లాక్‌లాండ్ దీవులు

## మా దగ్గర ఆటంబాంబు లాంటి ఆధారాలున్నాయి..

(మొదటి తరువాయి)

అక్రమాలు జరిగాయని రాహుల్‌గాంధీ విమర్శించారు. ఓటరు సవరణ చేపట్టి కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారని, దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేస్తే ఈసీ వ్యవహారం బయటపడిందని చెప్పారు. ఆరు నెలలపాటు తాము సొంతంగా దర్యాప్తు జరిపి ఆటమ్ బాంబు లాంటి ఆధారాలను సాధించామన్నారు.ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి కూడా అవకాశమే ఉండదని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. బీజేపీ కోసమే ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని, ఇది దేశద్రోహం కంటే తక్కువేం కాదని మండిపడ్డారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్కరినీ తాము వదిలిపెట్టబోమని హెచ్చరించారు. అధికారులు రిటైర్ అయినా, ఎక్కడ దాక్కున్నా కనిపెడతామని వార్నింగ్ ఇచ్చారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

(మొదటి తరువాయి)

దీనిపై ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్లు దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## రష్యాతో చమురు బేరం కొనసాగుతుంది

(మొదటి తరువాయి)

ఏమీ లేదని భారత్ పేర్కొంది. ముఖ్యమైన ఎజెండాపైనే తమ రెండు దేశాలు దృష్టి సారించాయని, అదే విధంగా రష్యా నుంచి చమురు కొనుగోలుకు భారత్ కట్టుబడి ఉందని స్పష్టం చేసింది. భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ శుక్రవారం నాడిక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. భారత్-అమెరికా దేశాల భాగస్వామ్యం అనేక మార్పులు, సవాళ్లను ఎదుర్కొందని తెలిపారు. ఇందుకు అనుగుణంగానే ముఖ్యమైన ఎజెండాపైనే తాము దృష్టి సారించామని చెప్పారు. ఈ భాగస్వామ్యం కొనసాగుతుందని విశ్వసిస్తున్నట్టు-ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సంబంధాల్లో అమెరికాతో భారత్ బలమైన భాగస్వామ్యాన్ని కలిగి ఉందన్నారు. గత కొన్నేళ్లుగా ఇవి మరింత బలపడ్డాయని చెప్పారు. ఏ రెండు దేశాల మధ్య సంబంధాలు మూడో దేశం కోణంలో చూడకూడదని, వివిధ దేశాలతో మన సంబంధాలు వేటికవే సొంత అర్హతలు కలిగి ఉన్నాయని జైశ్వాల్ అన్నారు. భారత్-రష్యా సంబంధాలపై మాట్లాడుతూ.. రెండు దేశాల మధ్య నిలకడైన సంబంధాలు ఉన్నాయని, కాలపరీక్షకు నిలిచిన భాగస్వామ్యం తమదని చెప్పారు. అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగానే తమ నిర్ణయాలు ఉంటాయని, దేశ ఇంధన ప్రయోజనాలను కాపాడుకోవడంతో భాగంగా అంతర్జాతీయ మార్కెట్లో అత్యుత్తమంగా ఉన్న వాటిని ఎంపిక చేసుకుని భారత్ ముందుకు సాగుతుందని అన్నారు. దేశ ఇంధన ప్రయోజనాలను కాపాడుకోవడంలో భాగంగా అంతర్జాతీయ మార్కెట్లో అత్యుత్తమంగా ఉన్న వాటిని ఎంపిక చేసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు.

## సీఎం రేవంత్‌కు కాళేశ్వరం నివేదిక

(మొదటి తరువాయి)

కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో అన్ని రకాల వైఫల్యాలు జరిగాయని, దీనికి కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పలువురు కారణమని నివేదికలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసినట్లు- తెలిసింది. వ్యవస్థలు కాకుండా వ్యక్తుల ఇష్టాల ప్రకారం పనులు జరిగాయని, ఉన్నత స్థాయిలో వచ్చిన ఒత్తిడులకు లొంగి నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకొన్నారని, ఆర్థిక అవకతవకలు జరిగాయని... ఇలా పలు అంశాలను కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ పేర్కొన్నట్లు- సమాచారం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి డీపీఆర్ తయారీ మొదలుకొని మేడిగడ్డ బ్యారేజీ కుంగడం... అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీల వరకు ఎప్పుడు ఏం జరిగింది... రికార్డుల ఆధారంగా ఎక్కడ ఎవరు బాధ్యులన్నది వివరంగా నివేదికలో తెలియజేసినట్లు- విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది.

జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# మీనాక్షి నటరాజన్ పర్యటనను అడ్డుకుంటాం

**-దేవాదుల ప్రాజెక్టు విషయంలో ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి**
**-వర్ధన్నపేట నియోజకవర్గంలోని దేవాదుల ప్రాజెక్టు కింద ఉన్న అన్ని చెరువులను సత్వరమే నింపాలి**
**-ఈ విషయంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే వెంటనే స్పందించాలి**
**-లేదంటే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి పర్యటనను అడ్డుకుంటాం**
**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి**



**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 01,తరంగాలు:** వర్ధన్నపేట నియోజకవర్గంలోని దేవాదుల ప్రాజెక్టు కింద ఉన్న అన్ని చెరువులను సత్వరమే నింపాలని లేదంటే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి పర్యటనను అడ్డుకుంటామని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు.గత పది రోజుల క్రితం ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి దేవదుల కెనాల్స్ కి నీళ్లు విడుదల చేస్తున్నట్లు ఫోటోలకు ఫోజులు ఇచ్చిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నియోజకవర్గంలోని ఐనవోలు వర్ధన్నపేట మండలాల్లో చుక్క నీరు లేక నెర్రెలు వారిన చెరువులను సందర్శించి దేవాదుల నీటి ద్వారా నింపి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం ఆశించిన వర్షాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఏదో నాలుగు రోజులు నాలుగు చినుకులు పడ్డాయని వర్షాలు బాగా కురుస్తాయని ఆశించి రైతన్నలు వరి నాట్లు వేసుకున్నారని ఇప్పుడు అవి ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని భూగర్భ జలాలు కనిష్ట స్థాయికి చేరుకోవడంతో కనీసం బోర్లు బావుల్లో నీళ్లు కూడా లేని పరిస్థితి ఏర్పడిందని ఇలాంటి పరిస్థితి ఏర్పడితే వేల రూపాయలు పెట్టుబడి పెట్టి వరి నాట్లు వేసుకున్న రైతన్నలపై మునిగే నక్క మీద తాడిపండు పడ్డట్లు రైతు అన్నల పరిస్థితి అగమ్య గోచరంగా మారిపోతుందని కాబట్టి ఇప్పటికైనా రైతుల సమస్యలను పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దేవాదుల ప్రాజెక్టు కింద ఉన్న అన్ని గ్రామాల చెరువులకు కెనాల్ ద్వారా నీటిని అందించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు న్యాయం చేయాలని లేదంటే రైతుల తరపున రైతులను సంఘటితం చేసుకొని మీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పర్యటనను రైతుల అందరితో కలిసి అడ్డుకొని ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను మీ పార్టీపై ఉన్న వ్యతిరేకతను మీ పార్టీ వ్యవహారాల ఇన్చార్జికి తెలిసే విధంగా చేస్తామని హెచ్చరించారు. వారి పర్యటనకు ముందు దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువులు నింపకపోతే తప్పకుండా రైతుల ఆక్రోసాన్ని మీరు మరియు మీ ప్రభుత్వం చూడక తప్పదని వెంటనే నీటిని విడుదల చేసి మీ చిత్తశుద్ధి చాటుకోవాలని మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధికై సిపిఐ పోరాటాలు






**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 01,తరంగాలు:** వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధి కై సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల రవి పాలకులను హెచ్చరించారు. గురువారం శివనగర్ తమర భవన్ లో సిపిఐ పార్టీ జిల్లా సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల రవి మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం వల్ల వరంగల్ జిల్లా వెనుకబడిందని ఇప్పటికైనా వరంగల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని తెలుపుతూ రెండు రోజులపాటు సిపిఐ వరంగల్ జిల్లా మహాసభలను వరంగల్ నగరంలో నిర్వహించగా ఆ మహాసభల్లో 316 మంది ప్రతినిధులు పాల్గొని జిల్లా సమగ్రాభివృద్ధి కోసం భవిష్యత్తులో చేయాల్సిన ఉద్యమాలపై సమగ్రంగా చర్చించి 17 తీర్మానాలను ఆమోదించినట్లు తెలిపారు. మామునూరు ఎయిర్పోర్టు పనులను వెంటనే ప్రారంభించాలని,కాజీపేట లోని కోచ్ ఫ్యాక్టరీ పనులను వేగవంతం చేయాలని, వరంగల్ టు హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ను ఏర్పాటు చేయాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇచ్చి ఎరువులు పురుగుమందులకు సబ్సిడీని ఇవ్వాలని,టెక్స్టైల్ పార్కులో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, విద్య వైద్యం ప్రైవేటీకరణను డిమాండ్ చేశారు.ఈ మహాసభలలో 31 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి గా షేక్ బాష్ మియా ఎన్నికైనట్లు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా మాట్లాడుతూ జిల్లాలో పలు ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని జిల్లాలోని అన్ని మండలాల్లో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి సంక్షేమ పథకాలు అమలు చేయాలని తీర్మానాలు చేశామని రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరిన్ని పోరాటాలకు సిపిఐ పార్టీ సన్నద్ధమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి గా ఎన్నుకున్నందుకు జాతీయ రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్ రవీందర్ గన్నారపు రమేష్ గుండె బద్రి తాళ్లపల్లి రాయల తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఎంతో ఉపయోగం





**-మహాలక్ష్మి పథకం కింద మహిళల ఉచిత ప్రయాణాలతో ఆర్టీసీ ఆర్థికంగా బలోపేతం అవుతుంది**
**-పరకాల ఆర్టీసీ బస్టాండ్ నందు నాలుగు నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించి, స్వయాన బస్ నడిపిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

పరకాల, ఆగస్టు 01,తరంగాలు: మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఎంతో ఉపయోగం అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల పట్టణ ఆర్టీసీ బస్టాండ్ నందు నాలుగు నూతన ఆర్టీసీ బస్సులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం స్వయానా బస్సు నడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మొట్టమొదటి సారిగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతున్నదని,2023 డిసెంబర్ 9 నుంచి మహాలక్ష్మి పథకం అమల్లోకి రాగా.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని అన్నారు.తెలంగాణ, కర్ణాటకలో మాత్రమే మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని అందిస్తున్నారని,త్వరలో ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు చేయబోతున్నారని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్ల టికెట్లపై ఉచిత బస్ ప్రయాణాల ద్వారా ఆర్టీసీ కి 6వేల కోట్లు లాభం వచ్చిందని తెలిపారు.రాష్ట్రంలోని కోటి మంది మహిళల ను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాం ట్లు, క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలుకేంద్రాలు, డెయిరీ యూనిట్, ఇతర స్వయం ఉపాధి పథకాలతో ఆర్థికంగా భరోసా అందిస్తుందని వెల్లడించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళాశక్తి పథకంతోమహిళా సంఘాలు బస్ లు కొనుగోలు ద్వారా ఆర్థికంగా ప్రగతి సాధిస్తుందని అన్నారు.ప్రజా రవాణాకు సంబంధించి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. త్వరలో పరకాల డిపోకు మరిన్ని బస్ లు రాబోతున్నాయని,పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను కొనుగోలు చేస్తున్నామని,ఉచిత బస్ ప్రయాణం ద్వారా మహిళలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది అన్నారు.

## ఫిరాయింపులపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ ఎమ్మెల్సీ రవీందర్ రావు కు లేదు

**టీపీసీసీ గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 01, తరంగాలు :** ఫిరాయింపులపై మాట్లాడే అర్హత టిఆర్ఎస్ ఎమ్మెల్సీ రవీందర్ రావుకు లేదని టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ అన్నారు. గత పది ఏళ్లలో కాంగ్రెస్ టిడిపి బీఎస్పీ పార్టీ నుండి గెలిచిన ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకొని మంత్రి పదవులు ఇచ్చారని టిఆర్ఎస్ పార్టీ పై వెంకట రమేష్ గౌడ్ ఫైర్ అయ్యారు రాష్ట్రంలోని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని ఎమ్మెల్సీ రవీందర్ రావు మాటలు నమ్మే స్థితిలో వరంగల్ జిల్లా ప్రజలు లేరన్నారు రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని వెంకట రమేష్ గౌడ్, ధీమా వ్యక్తం చేశారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే నాగరాజు పరామర్శ





హన్మకొండ ప్రతినిధి, ఆగస్టు 1,తరంగాలు: మృతుల కుటుంబాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పరామర్శించారు.శుక్రవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధిలోని దేవన్నపేట గ్రామానికి చెందిన పోలేపల్లి యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి యాదమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం అదే గ్రామానికి నందిపాక కుమారస్వామి, నందిపాక రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి నివాసాలకు ఎమ్మెల్యే నాగరాజు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.
తదనంతరం గ్రామం లోని పలు సమస్యలు ఎమ్మెల్యే నాగరాజు దృష్టికి తీసుకురాగా వాటిని పరిశీలించి త్వరతిగతన సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అయ్యల రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాట్ల విష్ణు యాదవ్, పోలేపాక అశోక్, నందిపాక భాస్కర్, వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల పవన్ కళ్యాణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.


## పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి

**వరంగల్ జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. బి.సాంబశివరావు**
**ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించిన వైద్యాధికారి భరత్ కుమార్..**



**వరంగల్ ప్రతినిధి,01ఆగస్టు,తరంగాలు:** నీళ్లు ఎక్కువ నిలిచిపోయిన చోట్ల నుంచి మలేరియా దోమలు వ్యాపిస్తాయని, అందువల్ల ఇంటి పరిసరాల్లో వీలైనంత వరకూ నీళ్లు నిలిచిపోకుండా చూసుకోవటం మంచిదని వరంగల్ జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. బి.సాంబశివరావు అన్నారు.శుక్రవారం దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్రైడే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. బి.సాంబశివరావు హాజరై దేశాయిపేట పలు ప్రాంతాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పరిసరాల ప్రాంతాలలో నీరు నిల్వకుండా చూడాలని, పౌష్టిక ఆహారం తీసుకోవాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, పరిసరాలు పరిశుభ్రత ఉంచుకోవాలని తెలిపారు. నాన్ కమ్యూనికేబుల్ డిసీసెస్ అనగా షుగర్, బీ.పీ, మరియు తదితర ఉన్నవాళ్లను గుర్తించి ఉచితంగా మందులు పంపిణీ చేయాలని డాక్టర్ భరత్ కుమార్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో దేశయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్.టి.భరత్ కుమార్ , పబ్లిక్ హెల్త్ మేనేజర్ జన్ను కోర్నెల్ ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు





హన్మకొండ ప్రతినిధి,ఆగస్టు 01,తరంగాలు: నూతన వధూవరులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆశీర్వదించారు. శుక్రవారం హన్మకొండ జిల్లా హంటర్ రోడ్డు శాయంపేట లోని టీవీఆర్ గార్డెన్స్ నందు పర్వతగిరి మండల ఎంపీడీవో మలోత్ శంకర్ నాయక్ కుమారుడు హనుమవిరాజ్ – రమ్య ల వివాహ విందు కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఎమ్మెల్యే వెంట టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ భవన్‌లో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

ప్రజల సమస్యలపై తక్షణమే స్పందన



హైదరాబాద్, ఆగస్టు 01,తరంగాలు:

హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడమే కాంగ్రెస్ పార్టీ చేపట్టిన విశిష్ట లక్ష్యం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పౌరుల వినతులను ఆత్మీయంగా స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, అభ్యర్థనలతో స్వయంగా ఎదురుగా వచ్చి మాట్లాడిన సమయంలో, వారు ఓర్పుతో వినటమే కాక, కొన్ని విషయంలో అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రతి ఒక్క పౌరుడి సమస్యను గౌరవంతో తీసుకుంటాం. అధికార యంత్రాంగం స్పందించకపోతే, ప్రజలు తమ హక్కుల కోసం ఎక్కడైనా అడగవచ్చు. ప్రజలతో కలసి ఉండటం, వారి అవసరాలకు సహకరించడం నా బాధ్యత అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా పలువురు ప్రజలు తమకు ఉన్న భూ సమస్యలు, పెండింగ్ పింఛన్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య సమస్యలు వంటి అంశాలపై వినతులు సమర్పించారు. ఎవరూ భయపడకుండా, నేరుగా ప్రజాప్రతినిధులకు తమ సమస్యలు తెలియజేసే అవకాశం ప్రజావాణి కార్యక్రమం ద్వారా లభిస్తోందని యశస్విని రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గాంధీ భవన్ సిబ్బంది, మరియు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతీ వినతిని నిర్లక్ష్యం చేయకుండా పరిష్కారం కోసం అనుసంధానం జరగాలనే దృష్టితో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచినట్టు, కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ఉన్నదన్న బలమైన సందేశాన్ని పంపినట్టు పర్యవేక్షకులు అభిప్రాయపడ్డారు.

# విద్యార్థులకు టై, బెల్టులు అందజేత.



**పాలేరు ఆర్సీ,01 ఆగస్టు (తరంగాలు) :** పాఠశాలలో విద్యార్థుల సంక్షేమం కోసం గ్రామస్తులు, దాతలు ముందుకు రావాలని ఎంఈవో రాయల వీరస్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని లోక్యాతండా గ్రామం ప్రాథమిక పాఠశాలలో వడ్త్యా శోభన్ నాయక్ ఆర్థిక సాయంతో విద్యార్థులకు టై, బెల్ట్, గుర్తింపుకార్డులు, పాఠశాల సిబ్బందికి గుర్తిపుకార్డులు అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో రాయల వీరస్వామి మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు పాఠశాలలో రూపుదిద్దుకుంటుందని, అందుకు సరిపడ వసతులు, సౌకర్యాలు ప్రభుత్వం కల్పించేదానితో పాటు, గ్రామస్తులు, పూర్వవిద్యార్థులు చేసే సహాయ సహకారాలు ఉపయోగపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ ఎం శ్రీనివాసరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే ఉత్తమ రాష్ట్ర సహకార బ్యాంకులుగా అవతరించడమే టీజీ క్యాబ్,అప్కాబ్ యొక్క ముఖ్య లక్ష్యం





టీజీ క్యాబ్,అప్కాబ్ చైర్మన్లు మార్నేనీ రవీందర్ రావు, గన్ని వీరాంజనేయులు

**హైదరాబాద్,ఆగస్టు 01, తరంగాలు :** సమర్ధవంతమైన నాయకత్వం, మార్గదర్శకత్వం,శిక్షణ, రీఫైనాన్స్ సేవలను అందించడం ద్వారా దేశంలోనే ఉత్తమ రాష్ట్ర సహకార బ్యాంకులు గా అవతరించడమే టీజీ క్యాబ్ మరియ్ను అప్కాబ్ యొక్క ముఖ్య లక్ష్యం అని టీజీ క్యాబ్,అప్కాబ్ చైర్మన్లు మార్నేనీ రవీందర్ రావు, గన్ని వీరాంజనేయులు అన్నారు.

2014 లో పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొత్త తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు లిమిటెడ్ గా మరియు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ గా విడిపోయిన తర్వాత విభజన హామీలు,సమస్యలు,పరస్పర సహకార అభివృద్ధి పై అప్కాబ్ మరియు టీజీ క్యాబ్ బ్యాంకుల చైర్మన్లతో మరియు అధికారులతో టీజీ క్యాబ్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్




మార్నేని రవీందర్ రావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత 1963లో హైదరాబాద్ నగరంలోని హైదరాబాద్ సహకార అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్, ఆంధ్రారాష్ట్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ రెండూ విలీనమై,హైదరాబాదు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ (ఏపిసిఓబి) గా ఏర్పడిందని,2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొత్త తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, రెండు రాష్ట్ర సహకార బ్యాంకులుగా పునర్వ్యవస్థీకరించబడి 2015 ఏప్రిల్ 2 నుండి స్వతంత్రంగా పని చేయడం ప్రారంభించాయి. 2015 మార్చి26న స్టేట్ కోఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్ కింద తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ గా అవతరించి 2015 ఏప్రిల్ 2 నుండి కార్యకలాపాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు.పునర్వ్యవస్థీకరణ అయిన10 సంవత్సరాల నుండి 2 బ్యాంకుల మధ్య పరస్పర సహకారాల కోసం కోసం, చిన్నసమస్యలపై,పదోన్నతులు,ఉద్యోగుల సమస్యలపై ఈరోజు చర్చించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో నాఫస్కోబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, టీజీ క్యాబ్ వైస్ చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య,టీజీ క్యాబ్ ఎండీ, వైకే రావు, అప్కాబ్ ఎండి శ్రీనాథ్ రెడ్డి, ఇరు రాష్ట్రాల బ్యాంకుల సీజీఎం లు జ్యోతి,రామచంద్రయ్య, జిఎం లత, డీజీఎం లు శ్రీనివాస రావు,దినేష్,రాజీవ్, వీర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి





-టాయిలెట్స్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిశుభ్రకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలి

-పాఠశాల ఆవరణలో కలుపు, పిచ్చి మొక్కలు ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

-అనుమతి లేకుండా విధులకు గైరాజరైన వాచ్ మెన్ పై చర్యలు తీసుకోవాలి

-ఆరేపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

**వరంగల్ ప్రతినిధి,1 ఆగస్టు, తరంగాలు:** పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, టాయిలెట్స్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిశుభ్రకరమైన వాతావరణ ఉండేలా చూసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యాపకులను ఆదేశించారు.శుక్రవారం వరంగల్ నగరంలోని ఆరేపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను , అన్ని తరగతి గదులను,పాఠశాల ఆవరణను పరిశీలించి ఆవరణలో కలుపు పిచ్చి మొక్కలు ఉండడం పట్ల ప్రధానోపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. అనుమతి లేకుండా విధులకు గైరాజరైన వాచ్ మెన్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. విద్యార్థుల చేత హిందీ, ఇంగ్లీష్ పుస్తకాలను చదివించి పఠన సామర్థ్యాన్ని పరిశీలించి, ఇష్టపడి చదివి పాఠశాలకు మంచిపేరు తేవాలని సూచించారు. యూనిఫామ్స్ నోట్ బుక్స్ వచ్చాయని అంటూ వాకాబు చేశారు. పదవ తరగతి విద్యార్థి యూనిఫామ్ వేసుకోకుండా ఉండడం గమనించిన కలెక్టర్ సంబంధిత ఉపాధ్యాయుని యూనిఫామ్ లేనిది అనుమతించకూడదని తెలుపుతూ విద్యార్థి తల్లిదండ్రులతో చరవాణిలో మాట్లాడి యూనిఫామ్ యొక్క ప్రాముఖ్యత ను గురించి కలెక్టర్ వివరించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్, ప్రధానోపాధ్యాయులు వెంకన్న, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు డైనింగ్ హాల్ కేటాయించాలి

-కృష్ణ కాలనీ హై స్కూల్ లో మధ్యాహ్న భోజన సమయంలో నీడ వసతి లేక విద్యార్థుల ఇబ్బంది

-ప్రధానోపాధ్యాన్ని నియమించాలి

-ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 01,తరంగాలు:** విద్యార్థులకు డైనింగ్ హాల్ కేటాయించడం తో పాటు పాఠశాల మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ అన్నారు. శుక్రవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ దగ్గరలో కృష్ణ కాలనీ ప్రభుత్వ పాఠశాలను ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ సందర్శించి, సర్వే నిర్వహించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ జంక్షన్ దగ్గరలో ఉన్నటువంటి కృష్ణ కాలనీ హైస్కూల్ లో మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు భోజనం చేసేటప్పుడు విద్యార్థులకు కనీసం నీడ వసతులు లేకుండా మరియు విద్యార్థులు భోజనం చేసేటప్పుడు బయట కూర్చొని తినడానికి కనీసం టేబుల్స్ లేక విద్యార్థులు కింద కూర్చొని మరియు ఇరుకుగా కూర్చొని తింటున్నారు. అదేవిధంగా కృష్ణ కాలనీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కనీసం ఇప్పటివరకు ప్రధానోపాధ్యాయుని నియమించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. అదేవిధంగా కృష్ణ కాలనీ ప్రభుత్వ పాఠశాలకు ఆనుకొని పెట్రోల్ బంకు ఉండడం వలన విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా మూత్రశాలలు కేవలం 17 బాత్రూంలు మాత్రమే ఉండటం వలన విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉన్నది అదేవిధంగా స్కూల్ యూనిఫామ్ కేవలం ఒక జత మాత్రమే ఇచ్చారని విద్యార్థులు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థులు భోజనం చేయడానికి డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని అన్నారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# ఆటో కార్మిక సోదరులకు అండగా ఉంటా





**-నా వంతు సహాయ సహకారాలు అందిస్తా**
**-ఆటో కార్మికుల కార్పొరేషన్ మరియు వారి సమస్యల పట్ల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే**
**-ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు**
**-ఆటో కార్మికులకు చొక్కాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు , టి ఏ డి యు అధ్యక్షుడు రవికుమార్**

**హన్మకొండ ప్రతినిధి,ఆగస్టు 01,తరంగాలు:**
ఆటో కార్మిక సోదరులకు అండగా ఉంటానని, వారికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధి లోని చింతగట్టు క్రాస్ రోడ్డు వద్ద న్యూ కాకతీయ ఆటో యూనియన్ చింతగట్టు, మునిపల్లె, సుభాస్ నగర్ గ్రామాల ఆటో కార్మికులకు కాంగ్రెస్ నాయకులు ఏరుకొండ శ్రీనివాస్ ఆటో కార్మికులకు చొక్కాలు పంపిణీ చేసే కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు,టి ఏ డి యు అధ్యక్షుడు గుడిమల్ల రవి కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై కార్మికులకు చొక్కాలు పంపిణీ చేశారు.తొలుత ఆటో కార్మిక సోదరులు ఎమ్మెల్యే నాగరాజు కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవం సందర్భంగా యూనియన్ వారు ఏర్పాటు చేసిన ఆటో ర్యాలీ స్వయంగా ఆటో నడిపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. గత ప్రభుత్వం ఆటో కార్పోరేషన్ ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తా అని హామీలకే పరిమితమైందన్నారు కానీ నేడు ప్రజాప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆటో కార్మిక సోదరులకు 12,000 ఇచ్చే యోచన సన్నహాలు చేస్తూ ముందుకు వెళ్తున్నారన్నారు. నాడు



సాధనకై ఉద్యమం నిర్వహించి ఆటోలు బంద్ చేసి సకలజనుల సమ్మె భాగస్వాములవుతూ తెలంగాణ రాష్ట్ర పోరాటంలో తమ వంతు క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరియు హసన్పర్తి మండల కేంద్రంలో ఆటో కార్మిక సోదరులు ఎక్కువ స్థాయి ఉన్నారు. వారికి అన్ని రకాలుగా అండగా ఉంటూమన్నారూ. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో వారికి కూడా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా ఆటో కార్మికులకు హామీ ఇచ్చారు.గత 10సం. రాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈనాడు ఆటో కార్మికులను పట్టించుకోకుండా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉచిత బస్ ప్రయాణం పెట్టీ ఆటో కార్మికుల పోట్టగొట్టారని ఆటో కార్మిక సోదరులను రెచ్చ కొడుతూ వారి రాజకీయ పబ్బం కోసం ఆటో కార్మికులను వాడుకుంటున్నారన్నారు. కావున ఆటో కార్మిక సంఘాలు కార్మికులు మాయమాటలను నమ్మొద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కృషి

**-భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డును మంజూరు చేయాలని పలు మార్లు కేంద్ర మంత్రిని కలసి కోరిన వరంగల్ ఎంపీ**
**-వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ**
**-బైపాస్ రోడ్డు వార్షిక ప్రణాళికలో నిధులు మంజూరు**
**-త్వరలో డీపీఆర్ ను తయారు చేసి టెండర్ పనులు పూర్తి చేస్తాం**



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 01,తరంగాలు :**
వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కృషి ఫలించింది.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం పలు మార్లు కేంద్ర రోడ్లు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీని కలసి కోరారు. భూపాలపల్లి పట్టణంలో ప్రధానంగా భారీ ట్రాఫిక్, బొగ్గు రవాణా, పవర్ ప్లాంట్ యాక్టివిటీల వల్ల ఎన్ హెచ్ -353C మీద తీవ్ర వాహన రద్దీ పెరగడంతో పట్టణమధ్యలో ప్రమాదాలు పెరిగిపోతున్నాయని ఎంపీ కేంద్రమంత్రికి వివరించారు. గత మూడు సంవత్సరాల్లో 576 రోడ్డుప్రమాదాలు జరగడంతో దాదాపు 233 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. ఈ పరిస్థితులను అధిగమించడానికి భూపాలపల్లి పట్టణాన్ని దాటి వెళ్లే ప్రత్యేక బైపాస్ రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని కేంద్ర మంత్రిని ఎంపీ కోరారు. 250 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బైపాస్ రోడ్డులో,175 కోట్లు నిర్మాణ పనులకు, 75 కోట్లు భూసేకరణకు వినియోగించలని ఈ నిధులను 2025- 2026 వార్షిక ప్రణాళికలో చేర్చాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు స్పందించిన కేంద్ర రోడ్లు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఈ వార్షిక ప్రణాళికలో నిధులు మంజూరు ఇస్తామని తెలియజేసారు. అందుకు సంబంధించిన డీపీఆర్ ను తయారు చేసి టెండర్ పనులు పూర్తి చేస్తామని వివరణాత్మక లేఖ ద్వారా కేంద్ర మంత్రి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ .. భూపాలపల్లి పట్టణ ప్రజల ఎన్నో ఏళ్ళ సమస్య తీరనుందని అన్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణంతో ట్రాఫిక్ సమస్య, ప్రజల భద్రతో పాటు ప్రయాణదూరంలో లాభం కలుగుతుందని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య ఆశాభావం వ్యక్తం చేశారు.

# రహదారికి అడ్డుపడుతున్న రైతులపై చర్యలు తీసుకోండి ..

**-జల్లేపల్లి గ్రామంలో దేవుని గుట్టకు వెళ్లే రోడ్డుకు అడ్డుపడుతున్న ఇద్దరు రైతులు.....**
**-గ్రామస్తులు అందరూ ఏకీభవించిన ఆ ఇద్దరు మాత్రం ఏకీభవించడం లేదు....**



**పాలేరు ఆర్సీ,01ఆగస్టు ( తరంగాలు )**
తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో దేవుని గుట్ట వెళ్ళు మట్టి రోడ్డు పనులకు అడ్డుపడుతున్న ఇద్దరు రైతులపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం తహసిల్దార్ లూథర్ విల్సన్ కు ఆ వినతి పత్రం అందజేశారు . వివరాలలోకి వెళితే జల్లేపల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామి భక్త బృందము వ్యవసాయ రైతులు అందరూ కలిసి హైదర్ సాయిపేట వెళ్ళు ఆర్ అండ్ బి రోడ్డు నుండి దేవుని గుట్టకు వెళు ్ళ భక్తుల సౌకర్యార్థమై వ్యవసాయ రైతుల సౌకర్యమై రోడ్డు సరిగా లేనందున గతంలో ఎన్నో మార్లు ఎన్నో ప్రభుత్వాలకు విన్నవించుకున్నా గాని చివరికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణం శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి విన్నవించగా. తక్షణమే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రోడ్డు మంజూరు చేయడం జరిగింది. రోడ్డుపరులకు గాను 14/7 2025 వ తారీకున రోడ్డు పోయేటప్పుడు ప్రారంభోత్సవ కార్యక్రమం చేసి రోడ్డు మంజూరు చేసిన ఈ రోడ్డును ప్రజలు రైతులు అందరూ ఉపయోగించుకునేలాగా చేయాలని కోరినారు. కానీ ఆ మార్గంలో ఉన్న రైతులు అందరూ రోడ్డు సౌకర్యార్థమై తమకు కావలసినంత భూమిని ఇవ్వటానికి ఒప్పుకున్నారు కానీ ఇద్దరు రైతులు మాత్రం చిర్రా యాకయ్య, తురక వెంకన్న రోడ్డు నిర్మాణానికి సహకరించక పోగా ఆటంకం కలిగిస్తున్నారు. రోడ్డు నిర్మాణ క్రమంలో వీరి యొక్క భూమి నామమాత్రం గానే తరుగు వస్తుంది. మిగతా రైతులందరూ వారి యొక్క భూములను ఎవరికి వారు స్పష్టంగా స్వచ్ఛందంగా ఇవ్వటానికి ముందుకు వచ్చారు. కేవలం పైన తెలిపిన ఇద్దరు వ్యక్తులు మాత్రమే రోడ్డు పనులకు ఆటంకం కలుస్తున్నారు. అట్టి వారిపై సరియైన క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి వారి ఇరువురిని సమన్వయపరిచి ప్రజలకు ఉపయోగపడే రోడ్డు నిర్మాణం జరిగే విధంగా సహకరించాలని ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని .మండల కాంగ్రెస్ నాయకులు కోట్ల కిరణ్ గ్రామ ప్రజలు తెలిపారు...

# వర్షపు నీరు నిల్వలేకుండా చూసుకోవాలి..

**- పాలేరులో శానిటేషన్ కార్యక్రమాలు పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ**




**పాలేరు ఆర్సీ,01 ఆగస్టు (తరంగాలు) :** . వర్షపునీరు నిల్వ లేకుండా చూసుకుని, అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా స్థానికసంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలంలోని పాలేరు పంచాయతీలో అమలవుతున్న శానిటేషన్ కార్యక్రమాలను ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామంలో ఎక్కడా మురుగు నిల్వ, వర్షపు నీరు నిల్వలేకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శి హరీష్ కు సూచించారు. పంచాయతీ కార్యదర్శులపై ప్రత్యేక నిఘా ఉంచి, మండలవ్యాప్తంగా శానిటేషన్, ఫ్రైడే డ్రైడే అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రాంచందర్ రావును ఆదేశించారు. వర్షాకాలం కావున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు మురుగు నిల్వలు లేకుండా చూసుకోవాలని, బ్లీచింగ్, ఫాగింగ్, మురికికాల్వలలో కీమోఫాస్ పిచికారీ చేయించాలన్నారు. వైద్యారోగ్య సిబ్బందితో సమన్వయం చేసుకుని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. ఆరోగ్య శాఖ అధికారులతో, ఆశాలతో ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వే నిర్వహించాలని కోరారు. ఎక్కడ చిన్నలోపం జరిగినా సంబంధిత అధికారులపై తక్షణ చర్యలు ఉంటాయని అన్నారు. పంచాయతీ సిబ్బంది శానిటేషన్ విషయంలో రాజీ పడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర రావు, మండల వైద్యాధికారి సాయికుమార్, పాలేరు, పంచాయతీ కార్యదర్శి హరీష్, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భూనీల సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుంకుమార్చన పూజలు



**మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం,ఆగస్టు 01, (తరంగాలు)**
శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం అమీనాపురం కేసముద్రం మున్సిపాలిటీ శ్రావణ మాసంలో రెండవ శుక్రవారం శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం,శ్రీ హెూమం,కుంకుమార్చన పూజలు ఆలయ అర్చకులు వినయ్ మిశ్రా,హేమంతా చార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధికంగా పాల్గొని విజయవంతం చేశారు.ఆలయ కమిటీ అధ్యక్షులు వోలం మురళి,బచ్చు పరమేశ్వర్,కొయ్య గూరి యాకుబ్ రెడ్డి,అంబటి మహేందర్ రెడ్డి,బాణాల నాగరాజు,శ్రీరామ్ సంతోష్ భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ టౌన్ కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా జల్లంపెల్లి శ్రీకాంత్,కార్యదర్శులు చంటి మాదిగ ఏకగ్రీవ ఎన్నిక**






**మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం, ఆగస్టు.01, (తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ టౌన్ కమిటీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బిర్రు యుగంధర్ మాదిగ అధ్యక్షతన ఎన్నుకోవటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ పాల్గొన్నారు.నూతన కమిటీలో భాగంగా అధ్యక్షులుగా జెల్లంపెల్లి శ్రీకాంత్ మాదిగ మరియు ప్రధాన కార్యదర్శిగా జన్ను చంటి మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుండె రామచంద్రు ,జల్లం పెల్లి చోటు, జల్లంపల్లి శ్రీనివాస్ ,కొంగర పెద్ద శ్రీనివాస్, గుండె యాకన్న, ఎమ్మెస్ ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు గుండె హరీష్, జలంపల్లి సురేష్ ,జల్లంపల్లి చింటూ తదితరులు పాల్గొన్నారు.నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మాపై ఇంత పెద్ద బాధ్యత పెట్టినటువంటి కంటిపూడి అరుణ్ మరియు బిర్రు యుగేందర్ కు మరియు జన్ను కృష్ణకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎడిటర్: దర్శం నాగరాజా
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

## అండర్ పాస్ ,ఎక్సావేటర్ తో పాటు మౌళిక వసతులు ఏర్పాటు చేయాలి..

**-మహబూబాబాద్ నియోజకవర్గంలోనే ఫ్రైట్ మెయింటెనెన్స్ వర్క్ షాపు ఏర్పాటు చేయాలి..**

**-రైల్వే డిఆర్ఎం ను కోరిన ఎమ్మెల్యే మురళీ నాయక్..**



**మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు 01,(తరంగాలు)**
మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో మౌళిక వసతులు,రైల్వే వర్క్ షాపుతో పాటు గ్రాండ్ ట్రంక్ ,ఏపీ, తమిళనాడు ,వందే భారత్,ఎల్ టిటి ,గరీబ్ రధ్ ఎక్స్ ప్రెస్ లను అపాలని,మహబూబాబాద్ నియోజకవర్గంలోనే ఫ్రైట్ మెయింటెనెన్స్ వర్క్ షాపు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మురళీ నాయక్ కోరారు.నియోజకవర్గ పరిధిలోని రైల్వే స్టేషన్లలో నెలకొన్న సమస్యల ను పరిష్కరించాలనిరైల్వే డిఆర్ఎమ్ గోపాలకృష్ణ న్ కు వినతిపత్రాన్నిఅందజేశారు.అనంతరం డిఆర్ఎం గోపాల కృష్ణనాన్ గారితో కలిసి ఎమ్మెల్యే మురళి నాయక్ రైల్వే స్టేషన్ నుపరిశీలించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా నాయకులు,పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీలో ఇబ్బందులు రావొద్దు..





**- వర్షపు నీరు నిల్వలేకుండా చూసుకోవాలి..**

**- ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి**

**- ఫీవర్ సర్వే ఏరోజుకారోజు నిర్వహించాలి.**

**- గైగొళ్లపల్లి సందర్శనలో అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ.**

**పాలేరు ఆర్సీ,01 ఆగస్టు ( తరంగాలు) :**
. పెన్షన్ పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తొద్దని అడిషనల్ కలెక్టర్ (స్థానికసంస్థల) డాక్టర్ శ్రీజ అన్నారు. శుక్రవారం చేయూత పెన్షన్ పంపిణీ కార్యక్రమ నిర్వహణ పర్యవేక్షించచడంకోసం కూసుమంచి మండలంలోని గైగొళ్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ముందుగా గ్రామంలో అమలువుతున్న డ్రైడే కార్యక్రమం తీరుతెన్నులు పరిశీలించారు. వర్షపునీరు ఎక్కడా నిల్వఉండకుండా చూడాలని సూచించారు. పంచాయతీ అధికారులు, వైద్యారోగ్య సిబ్బందితో సమన్వయం చేసుకుని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. సీజనల్ జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున మురుగునీరు నిల్వలేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ఆమె సందర్శించి గ్రామంలో పారిశుధ్యం పకడ్బందీగా అమలు చేయాలని గ్రామకార్యదర్శి చంటికి సూచించారు. పారిశుధ్యం విషయంలో ఎక్కడ చిన్నలోటుపాట్లు ఉన్నా పరిస్థితి సీరియస్ గా ఉంటుందని సున్నితంగా హెచ్చరించారు. పెన్షన్ పంపిణీలో ఏమైనా టెక్నికల్ సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ పంపిణీ లో ప్రస్తుత పోస్టల్ విధానం ద్వారా కాకుండా నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అక్కడ ఉన్న పెన్షన్ లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రరావు, గైగొళ్లపల్లి, లాల్సింగ్ తండా, చంద్యా తండా పంచాయతీ కార్యదర్శులు, పోస్టల్ అధికారులు పాల్గొన్నారు.


## వరంగల్ జిల్లా నూతన ఏపీఎంల కార్యవర్గం ఎన్నిక

**సెర్ప్ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా రాజీర్**





సుధాకర్ కార్యదర్శి



రాజీరు యూనియన్ అధ్యక్షులు

**వరంగల్ ఆగస్ట్ 01:-**
తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఉద్యోగులుగా వరంగల్ డిఆర్డిఏ లో జైనింగ్ ఆర్డర్ పొందిన నూతన ఏపీఎం లందరూ శుక్రవారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా ఏ. రాజీర్ ప్రధాన కార్యదర్శిగా ఏ సుధాకర్ కోశాధికారిగా రంగు కిరణ్ కుమార్ ఉపాధ్యక్షునిగా సారయ్య సహాయ కార్యదర్శిగా రాజకుమార్ ముఖ్య సలహాదారులుగా ముఖ్యర ఈశ్వర్ లను ఉద్యోగులు నియమించుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాజీర్ మాట్లాడుతూ... ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుటకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి బాధ్యత విధంగా పనిచేస్తానని తెలిపారు. అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉద్యోగుల అందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతనంగా ఏర్పడిన కార్యవర్గ సభ్యులందరూ డిఆర్డిఓ కౌసల్య దేవి అడిషనల్ డి ఆర్ డి ఓ మేడం లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణాచారి రమేష్ రాజు రమాదేవి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు దామెర రాజేందర్ పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలి

**-ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్**

**-కలెక్టర్ ను కలిసిన జర్నలిస్టు నేతలు**




**హన్మకొండ ప్రతినిధి, ఆగస్టు 01, తరంగాలు:**
హన్మకొండ జిల్లాలో ఇటీవల సీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు పెట్టిన తప్పుడు కేసును వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్,బండి విజయ్ కుమార్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడుతాడి బాపురావు, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ తదితరులు గురువారం హన్మకొండ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు బనాయించిన తప్పుడు కేసు వివరాలను వారు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,రాజేందర్ గతంలో దాదాపు పదేండ్లు వివిధ పత్రికల్లో రిపోర్టర్ గా పనిచేశారని, ప్రస్తుతం సొంత పత్రికను నడుపుతున్నారని, ఐనవోలు తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై రాజేందర్ పత్రికలో వరుస కథనాలు ప్రచురించారని తెలిపారు. దీనిని మనసులో పెట్టుకున్న ఐనవోలు తహశీల్దార్ రాజేందర్ పై కుట్రపన్ని పథకం ప్రకారం ఓ యూట్యూబర్ సహాయంతో పోలీసులతో కుమ్మక్కై కావాలని తప్పుడు కేసు నమోదు చేయించి జైలుకు పంపించారని ఆరోపించారు. నీతి, నిజాయితీతో వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడం సరైంది కాదని అన్నారు. కావాలని ఒకరిద్దరు రాజేందర్ పై సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలు చేస్తున్న యూట్యూబర్ ను వదిలేసి ఏ తప్పు చేయని జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు అక్రమంగా కేసు బనాయించి వేధిస్తున్నారని అన్నారు.ఈ కుట్రపూరిత అక్రమ కేసు వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు పెట్టిన కేసును ఉపసంహరింపజేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఐనవోలు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన భూములు, ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్ లపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. జర్నలిస్టులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులకు బాధ్యులైన ఐనవోలు తహశీల్దార్, ఎస్ ఐలను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి జర్నలిస్టు దామెర రాజేందర్ పై అక్రమ కేసు తొలగించక పోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలమాని గోపాల్, పాలడుగుల సురేందర్, సభ్యులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ కలెక్టర్ కు పరామర్శ



**జఫర్గడ్ ప్రతినిధి,ఆగస్ట్ 1(తరంగాలు):**
మండలంలోని సూరారం గ్రామంలో నాగర్ కర్నూలు కలెక్టర్ సంతోష్ నాయక్ తల్లి శాంతమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరై శాంతమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# మానుకోట గడ్డపై ఎమ్మెల్యే మురళి నాయక్ మార్క్

**-ప్రజా సమస్యలు వింటూ సత్వర పరిష్కార మార్గం చూపుతూ పర్యటనలు**



**మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు 01,( తరంగాలు)**
తన సొంతగడ్డ మానుకోట నియోజకవర్గ ప్రజలపై మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ ప్రత్యేక శ్రద్ధ చూపడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే ఏజెన్సీ గ్రామాలు,తండాల ,గ్రామాల అభివృద్ధికి 400 కోట్ల రూపాయల నిధులుతీసుకొచ్చి రికార్డ్ సృష్టించారు.మహబూబాద్ పట్టణ ప్రజల ఇబ్బందులు తగ్గించేందుకు పక్కా ప్రణాళికను సిద్ధం చేశాడు.గత10 ఏండ్ల కష్టలు ఒక్కక్కటిగాతొలిగించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.అధికారులు కూడా సమన్వయంతో పని చేయాలన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం రోజు మహబూబాబాద్ మున్సిపాలిటీలోని 17 వార్డులో స్థానిక మున్సిపల్ అధికారులు,ఇరిగేషన్ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి 17వ వార్డులను పరిశీలించారు.ఇందులో భాగంగా రామన్నపేట కాలనీ, జగ్జీవన్ రావు నగర్ కాలనీ లో ఇంటింటికి తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు స్థానికులు 17వ వార్డులోని డ్రైనేజీ, విద్యుత్, స్కూలు అంగన్వాడి, మంచినీటి బావి వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.దీంతో ఎమ్మెల్యే పర్యటన దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అంతేకాకుండా ఎన్నడు లేని విధంగా మున్సిపాలిటీలో వార్డుల అభివృద్ధికి ఒక్కో వార్డుకు 50 లక్షల రూపాయల నిధులు ఇచ్చినము అంటే ఆది మన ప్రభుత్వమే అని తెలియజేశారు.ఈ సందర్భంగా ఇదే వార్డ్ లో ఉన్న పలువురు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న బాధితులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు,పట్టణ నాయకులు, కార్యకర్తలు,స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఆగష్టు 1 నుండి 7 వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు

**-ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే త్రాగించాలి**
**-జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్**




**మహబూబాబాద్, ప్రతినిధి ఆగష్ట్.01(తరంగాలు)** ఆగష్టు 1 నుండి 7 వ తేదీ వరకుతల్లి పాలవారోత్సవాలుపురస్కరించుకొని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, కాన్పు అయిన మొదటి కొద్ది రోజులు తల్లిపాలు చిక్కగా, పసుపు రంగులో ఉంటాయని, దీనిని ముర్రుపాలు లేదా కొలస్ట్రామ్ అంటారని ఇందులో ప్రోటీన్లు, మరియు రోగాలను ఎదుర్కొనే శక్తిని పెంచే గుణం ఎక్కువగా ఉంటుందని, వీటికి తోడుగా విటమిన్ ఎ,బి లతో పాటు తగినంత ఐరన్ కూడా ఉంటుందని ముర్రుపాలు బిడ్డకు సంజీవని వంటివని ఇవి అమృతంతో సమానమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ తెలిపారు.ముర్రుపాలతో శిశువులు చక్కగా పెరుగుతారని. అప్పుడే పుట్టిన బిడ్డ ప్రేగులకు జీర్ణశక్తిని బాగా ఉంచడంలో తోడ్పడతాయని అంతేకాక, కామెర్లు, మరియు విరేచనాల వంటి ప్రమాదకరమైన రోగాల నుండి కాపాడతాయని తెలిపారు.

**6 నెలలదాకా తల్లిపాలివ్వటం అత్యంత ప్రయోజనకరం**

1.తల్లిపాలు బిడ్డకు అత్యంత సహజమైన, సురక్షితమైన మరియు పుష్టికరమైన ఆహారం, సీసా పాలు త్రాగే పిల్లల కన్నా తల్లిపాలు త్రాగే పిల్లలు ఎక్కువ బలంగా తెలివిగా వుంటారు వారికి రోగాలను ఎదుర్కునే' శక్తి ఎక్కువగా వుంటుంది.

2. తల్లి పాలు తేలికగా అరుగుతాయి. ఇవి శుభ్రంగా మరియు ఎటువంటి క్రిములు లేకుండా వుంటాయి..

3. తల్లిపాలు పిల్లని శ్వాసకోశ వ్యాధులు, అలర్జీలు, ఆస్తమా మరియు చర్మవ్యాధుల నుండి రక్షిస్తాయి.

4. తల్లిపాలు త్రాగే బిడ్డ యొక్క దవడలు బాగా బలపడతాయి.

5. బిడ్డకు పాలు త్రాగించే తల్లికి మనసులో తృప్తితో బాటు, నెలసరిలో రక్తస్రావం కూడా తక్కువగా ఉంటుంది. పాలిచ్చినంత కాలం మర్చి గడ్డం రాకుండా గడ్డ నిరోధకంగా కూడా పని చేస్తుంది.

6. కేవలం తల్లిపాలే బిడ్డ యొక్క మానసిక మరియు శారీరక వికాసానికి అవసరమైన పోషణ ఇస్తాయి. వగలూ, రాత్రీ కలిపి బిడ్డకు కనీసం 8-10 సార్లు పాలివ్వాలి. వయస్సు 0 నుండి 6 నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఆహారం వద్దు 7 నుండి 8 నెలలు తల్లిపాలు మరియు 3 సార్లు పై ఆహారం 9 నుండి 11 నెలలు, తల్లిపాలు ం 4 సార్లుపై ఆహారం బిడ్డ పుట్టిన గంటలోగా తల్లిపాలు త్రాగించాలి దీనివల్ల పాలు బాగా పడి బిడ్డకు సమృద్ధిగా పాలు లభిస్తాయి.

కాన్పుకాగానే వచ్చే మొదటి చిక్కని, పసుపు రంగులో ఉండే ముగ్ధపాలు బిడ్డకు తప్పిన త్రాగించాలి. సంపూర్ణ పోషకవిలువలతో కూడిన ఈ ముర్రుపాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి.తల్లికి లేదా బిడ్డకూ ఒకవేళ ఒంట్లో బాగా లేకపోయిన' బిడ్డకు పాలివ్వడం మానవద్దు బిడ్డను ఒకవేళ విరేచనాలు అవుతున్నా తప్పకుండా తల్లిపాలే ఇవ్వాలి. తల్లి ఎప్పుడూ తగినంత సంతులిత ఆహారం తీసుకుంటూ ఉండాలి.

పంచదార నీళ్ళ తేనె, ఆవుపాలు లేదా మేకపాలు, వన, గోమూత్రం బిడ్డకు పట్టవద్దు.

6 నెలలు పూర్తయ్యే వరకూ బిడ్డకు తల్లి పాలు తప్ప మరి ఏ ఇతర పదార్థాలు ఇవ్వవద్దు. బిడ్డకు ఏ రుతువులోనైనా మంచినీరు పట్టనక్కర లేదు. సీసా పాలు కూడా ఇవ్వవద్దు. బిడ్డ తల మరియు శరీరం అడ్డంగా ఉండేలా పట్టుకోవాలి. బిడ్డ తల స్తనం వైపుకి, ముక్కు చనుమొన వైపుకి ఉండాలి.బిడ్డ శరీరం పూర్తిగా తల్లి ఒడిలో ఉంచినందువల్ల బిడ్డకు చక్కటి ఆసరా లభిస్తుంది. దీని వల్ల తల్లి మరియు బిడ్డకు చక్కని అమబంధం ఏర్పడుతుంది మరియు బిడ్డకు వెచ్చదనం లభిస్తుంది.బిడ్డ నోరు తెరవగానే చనుమోనను బిడ్డ నోటికి అంధించాలి. బిడ్డ యొక్క క్రింది పెదవి, చనుమొన పూర్తిగా బిడ్డ నోటిలోకి వెళ్ళాలి.బిడ్డకు రెండు స్తనాల నుంచి పాలు త్రాగించాలి ఒక స్తనంలో పాలు బిడ్డ పూర్తిగా త్రాగటానికి దాదాపు 20 నిముషాలు పడుతుంది.

7. బిడ్డకు పాలివ్వాలని తల్లికి స్వయంగానే స్తనాలు నిండినట్లు ఉండటం ద్వారా తెలుస్తుంది. అందువల్ల, పాలిచ్చిన ప్రతిసారి, తల్లికి మనసులో తృప్తిగా ఉంటుంది. ఇది మరింత పాల ఉత్పత్తికి దోహదపడుతుందని తెలిపారు.

# శీర్షిక బోనాలు తెచ్చాము ఓయమ్మా





కోటికోటి దండాలు మా పెద్దమ్మ తల్లి
శతకోటి దండాలు మా పోచమ్మ తల్లి

బోనాలు తెచ్చాము ఓయమ్మా
మము సల్లంగా దీవించు మాయమ్మ

కరువు కాటకాలు లేకుండా మమ్ములను
కాపాడవమ్మాజి
సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మమ్ములను
కాపాడవమ్మా

అహంకార అంధకారంతో విర్రవీగే దుష్టులకు
జ్ఞానజ్యోతిని హృదిలో వెలిగించవమ్మా
మా అంతరంగం నిండా నీవే కోలువై ఉన్నవమ్మా

మా ధైర్యదీపికవు నీవమ్మ
శక్తిరూపమే నీవమ్మ

ఈ శ్రావణ మాస బోనాల పండుగ మీ జీవితంలో వెలుగులు నింపాలని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు బోనాల పండుగ శుభాకాంక్షలు
రచన మంజుల పత్తిపాటి
మాజీ డైరెక్టర్
ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218

# ఉచిత ప్రకటనలు మాని వాస్తవాలు తెలుసుకోండి

**-విమర్శలు తప్ప వాస్తవాలను తెలుసుకోరా...?**
**-ఫోటోలకు పోజులిచ్చే సంస్కృతి బిజెపిది**
**-పత్రికల్లో కనిపించేందుకు పనికిరాని ప్రకటనలు**
**-చెరువులు నేర్రలు బాసిందెక్కడో చూపిస్తారా...?**
**-రాజకీయ విమర్శలకు రైతులను వాడుకోవడం సిగ్గుచేటు**
**-మీరు చెప్పేది నిజమైతే క్షేత్రస్థాయిలో నిరూపిస్తారా...?**
**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం**



**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 01,తరంగాలు :** ఫోటోలకు ఫోజులిచ్చి రాజకీయాలు చేసే చరిత్ర బీజేపీ ది మాత్రమేనని, ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం పాటుపడుతున్న ప్రజాపాలనది కాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. శుక్రవారం ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ బిజెపి నేతలు రాష్ట్రంలో రైతులకు కేంద్రం నుండి రావాల్సిన ఎరువులు సకాలంలో తెప్పించడంలో ఎలాంటి కృషి చేయకపోగా రాష్ట్రంలో రైతు సంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీపై పనికిరాని ప్రకటనలు చేస్తూ రాక్షసానందం పొందడం సిగ్గుచేటని అన్నారు. బిజెపి నేతలు నాలుగు గోడలకే పరిమితమై కేవలం పత్రికల్లో కనిపించడానికి ప్రజల్లో వారి పేర్లు మర్చిపోకుండా ఉండడానికి సత్య దూరమైన ప్రకటనలు చేయడం వారికి అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. అబద్దాల పునాదులపై అధికారం చలాయిస్తున్న బిజెపి వారి ఆధ్వర్యంలో కార్యకర్తలుగా ఉన్న వ్యక్తులు సైతం అదే అబద్దాలను ఆయుధాలుగా చేసుకొని కేవలం వారి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి స్థానిక ఎమ్మెల్యే నాగరాజు పై చిల్లర విమర్శలు చేయడం తగదని అన్నారు.రైతులకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ అవసరాలకు నీళ్లు లేవని, నీళ్లు లేక చెరువులు నెర్రలు బారుతున్నాయని విమర్శలు చేస్తూ వాస్తవిక విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా అధికార పార్టీకి ఎలాగైనా ప్రజల్లో చెడ్డపేరు తేవాలనే ఉద్దేశంతో చేసిన ప్రకటనలే తప్ప నియోజకవర్గంలో ఏ మండలంలో ఏ గ్రామంలో నేటికీ రైతులకు వ్యవసాయ అవసరాలకు గాని మంచినీటి అవసరాలకు గాని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు.

బిజెపి నేతలకు ఎక్కడైనా నిజంగా నీరు లేక చెరువులు నెలలు బారినట్లయితే వారి ప్రకటనలో వాస్తవం ఉంటే తక్షణమే ప్రజాక్షేత్రంలో చర్చపెట్టి ఆ చెరువుల వివరాలు మాకు అందిస్తే తక్షణమే ఎమ్మెల్యేతో చర్చించి నీళ్లు లేని చోట నీటిని అందించి ఆ చెరువు నింపడానికి కృషి చేస్తామని వాస్తవిక అంశాలను సూచించి ప్రతిపక్ష పాత్రను పోషించాలి తప్ప సత్య దూరమైన ప్రకటనలు చేసి ప్రజల్లో చులకన కాకూడదని నీచ రాజకీయాలు మానుకోవాలని ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకన్న గౌడ్, బిజెపి నేతలకు సూచించారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిత్యం ప్రజల్లో ఉంటూ అడుగడుగున ప్రజల మన్ననలు పొందుతున్న వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు పై విమర్శలు చేసే ముందు ప్రతిపక్ష నాయకులు ఎవరైనా ఒకటికి పది సార్లు వాస్తవ విషయాలను పరిశీలించుకుని విమర్శ చేసే ముందు వారే ఆత్మ విమర్శ చేసుకుని మాట్లాడితే బాగుంటుందని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, కీమా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులకు బిల్లా సుధీర్ రెడ్డి పరామర్శ, ఆర్థిక సహాయం



**రాయపర్తి, ఆగస్టు 01,తరంగాలు :** ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. రాయపర్తి మండల కేంద్రానికి చెందిన కంతుల సోమక్క ఇటీవల మృతి చెందింది.పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చ రమేష్,మాజీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు,రాయపర్తి పట్టణ తాజా మాజీ ఉపసర్పంచ్ ఎండి మహమూద్,మండల నాయకులు ఎండి నయీమ్,రాయపర్తి పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పీరాని ప్రవీణ్,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ

**ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**






**రాయపర్తి, ఆగస్టు 01,తరంగాలు :** ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. రాయపర్తి మండలం పెరికేడు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిమ్మల ఐలయ్య, అద్దపు కృష్ణమూర్తి, అబ్బోజు చంద్రకళా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఒక్కో కుటుంబనికి 50 కేజీల బియ్యం,ఆయిల్ క్యాన్ ను బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు.అదేవిధంగా గారే పెద్ద సాయిలు ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకోని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుంగా వారిని బీఆర్ఎస్ మండల నాయకులు పరామర్శించి,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ అందజేశారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ముఖ్య నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి,స్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మెర వీరాస్వామి, తాజా మాజీ సర్పంచ్ చిన్నల రాజబాబు, తాజా మాజీ ఎంపీటీసీ బండి రాజబాబు, పార్టీ ముఖ్య నాయకులు ఆకుల సమ్మయ్య, నిమ్మల మల్లయ్య, ఎండీ అంజాద్ పాషా, భాషబోయిన పెద్ద సుధాకర్, బండి నర్సయ్య, నిమ్మలా మధు, ఎండీ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

## ఫిరాయింపులపై మాట్లాడే అర్హత ఎమ్మెల్సీ రవీందర్ రావుకు లేదు

**–టీపీసీసీ సోషల్ మీడియా మాజీ రాష్ట్ర కొ ఆర్డినేటర్ అడుప మహేష్**



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 1, తరంగాలు**

ఫిరాయింపులపై మాట్లాడే అర్హత బిఆర్ఎస్ ఎమ్మెల్సీ రవీందర్ రావుకు లేదని టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర మాజీ రాష్ట్ర కో ఆర్డినేటర్ అడుప మహేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ గత పది ఏళ్లలో కాంగ్రెస్ టిడిపి బి ర్ స్ పార్టీ నుండి గెలిచిన ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకొని మంత్రి పదవులు ఇచ్చారని టిఆర్ఎస్ పార్టీ పై అడుప మహేష్ ఫైర్ అయ్యారు. రాష్ట్రంలోని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని ఎమ్మెల్సీ రవీందర్ రావు మాటలు నమ్మే స్థితిలో వరంగల్ జిల్లా ప్రజలు లేరన్నారు.రానున్న స్థానిక ఎన్నికల్లో వర్ధన్నపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని మహేష్ దిమా వ్యక్తం చేశారు

## దశ దిన కార్యక్రమం లో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్ట్ 1,(తరంగాలు):**

మండలంలోని,సూరారం గ్రామం నందు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తల్లి బదావత్ శాంతి సంస్మరణ సభ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య హాజరై వారి చిత్ర పటానికి నివాళు లు అర్పించారు.వారితో పాటుగా మాజీ ఎంపీపీ కాంగ్రెస్ జిల్లా నాయకులు మనోజ్ రెడ్డి ఎంపీడీఓ సుమన్, పార్టీకి ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## వరంగల్ పోలీస్ కమిషనర్ పిఆర్వో మోహన కృష్ణ కు బంగారు పతకం




**వరంగల్ ప్రతినిధి,ఆగస్టు 01, తరంగాలు :**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పి ఆర్ ఓ మోహన కృష్ణ బంగారు పతకం సాధించారు.వరంగల్ మామూనూరు లో నిర్వహిస్తున్న పోలీస్ డ్యూటీ మీట్ లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పి. ఆర్. ఓ ,ఫోటోగ్రాఫర్ ఈ బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు.గురువారం ప్రారంభమైన తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ లో పి. ఆర్. ఓ మన్నవ మోహన కృష్ణ ప్రొఫెషనల్ ఫోటో గ్రఫీ విభాగంలో ఈ బంగారు పతకాన్ని సాధించి భద్రాద్రి పోలీస్ జోన్ కు తొలి బంగారు పతకాన్ని అందించారు.ఫోటోగ్రఫీ విభాగంలో బంగారు పతకం సాధించిన ఆయనను పలువురు పోలీసు అధికారులు అభినందించారు.

## బన్న స్వామి చిత్రపటానికి ఆరురి రమేష్ నివాళి



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 01,తరంగాలు :**

బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్ తండ్రి చిత్రపటానికి వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరురి రమేష్ నివాళులర్పించారు. వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ పరిధిలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్ తండ్రి బన్న స్వామి ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం వారి నివాసానికి వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ వెళ్లి స్వామి చిత్రపటానికి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ప్రెస్ క్లబ్ గా మారిన మార్కెట్ యార్డు

**–అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులు**

**–తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చింది అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా**

**–గిరిజనుల,దళిత బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కేసీఆర్ ప్రభుత్వం పనిచేయడం వల్లే ఈరోజు తెలంగాణ ప్రజలు అభివృద్ధి దిశగా కొనసాగుతున్నారు.**

**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 01,తరంగాలు :**

వర్ధన్నపేట కాంగ్రెస్ నాయకులు అధికారాన్ని చేతిలో పెట్టుకొని క్యాంప్ ఆఫీసులను,మార్కెట్ యార్డ్ ఆఫీసులను కాంగ్రెస్ పార్టీ ఆఫీసులుగా మార్చుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని వర్ధన్నపేట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూల్ల.కుమారస్వామి పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజనులు మరియు దళిత బహుజన సమాజ వర్గాల కోసం బి ఆర్ ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేసిందని అన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్ది వాటి అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు కేటాయించి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు గిరిజనుల కోసం కేటాయించి వారు అభివృద్ధి ధ్యేయంగా పని చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల కాలంలో చేసిన అభివృద్ధి పనులు పథకాలపై బహిరంగ చర్చ కు సిద్ధంగా ఉన్నారా అంటూ కాంగ్రెస్ నేతలకు సవాల్ విసిరారు. మా ప్రభుత్వ ఆయాంలో చేసిన అభివృద్ధి



మరియు సంక్షేమ పథకాలపై చర్చకు సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే సమయం మరియు వేదిక ఎక్కడో చెప్పి చర్చ కు రావాలని కాంగ్రెస్ నేతలను డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలు పై ప్రజలకు వివరించి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి బుద్ధి చెప్పే విధంగా పనిచేస్తామని ప్రజలు మాతోనే ఉన్నారని ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు బుద్ధి మార్చుకొని అధికార దుర్వినిగానికి పాల్పడకుండా ప్రజల అభివృద్ధి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.

# ప్రజా భద్రత -పోలీసు బాధ్యత

**మహబూబ్నగర్ ,ఆగస్టు 01, (తరంగాలు)**

జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ 2టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్యాక్సీ స్టాండ్ ఏరియాలో ప్రజా భద్రత – పోలీసు బాధ్యత కార్యక్రమం నిర్వహించారు.టూ టౌన్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఇజాజుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పట్టణ ప్రజలు డ్రైవర్లతో సిఐ మమేకమై సుదీర్ఘంగా మాట్లాడారు. స్కూళ్ళు కాలేజీలు గ్రామాలు, పట్టణాలు, మారుమూల ప్రాంతాలలోని ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, చట్టాలపై అవగాహన కల్పించడం, నేరాల నివారణకు ప్రజలను చైతన్యవంతం చేయడం వంటి అంశాలపై వివరంగా వెల్లడించారు.పోలీసుల ఉనికి మీ భద్రత కోసం" చట్టపరంగా జీవించే వారికి భయపడాల్సిన అవసరం లేదు.వర్గాలుగా విడిపోయి గొడవలు పెట్టడం సమాజ అభివృద్ధికి ఆటంకం.రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు అన్నివేళలా పోలీసు రికార్డులో ఉంటారు – ఇది జీవితాంతం మచ్చ.ఎన్నికల సమయంలో గందరగోళం సృష్టించే వారిపై కఠిన చర్యలు – బైండోవర్ తప్పదు.కేసుల్లో ఇరుక్కుంటే ఉద్యోగాలు, పాస్పోర్ట్, విదేశీ అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది.మహిళల పట్ల గౌరవం తప్పనిసరి – వేధింపులపై శిక్షలు తీవ్రంగా ఉంటాయి.ముఖ్యంగా బాలికలు చదువుకునే వయసులో ప్రేమలు పెళ్ళిళ్ళు



అని మోహ వ్యామొహాలకు లోనై చిన్న చిన్న ఆకర్షణలకు గురై విలువైన జీవితాన్ని, భవిష్యత్తును పాడుచేసుకోవద్దని అన్నారు.మహిళలు విధ్యారినులపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే షిటీమ్ కొండంత అండగా ఉంటుంది.సమాచారం ఇచ్చి సహాయం పొందండి అన్నారు.సైబర్ మోసాలకు లొంగకండి, ఆశలకు బలి కాకండి.డ్రగ్స్, గంజాయి, మద్యం, పేకాట – ఇవి జీవితాలను నాశనం చేస్తాయి.

రోడ్డు భద్రత పాటించాలి – మద్యం సేవించి వాహనాలు నడపకండి.ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేయరాదు–అక్రమ రేషన్ వ్యాపారాలు నేరమే.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి. వారికి పెద్దలు ఆదర్శంగా ఉండి మహబూబ్ నగర్ జిల్లాను నేర రహిత జిల్లాగా మార్చాలన్న జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానికి IPS సంకల్పాన్ని వివరించారు.ప్రజలతో పోలీసుల భాగస్వామ్యం ద్వారా సమాజ శాంతి భద్రతలు మెరుగుపడతాయని, సమస్యలు ఉన్నచో నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో 2టౌన్ ఎస్ఐ నరేందర్ రెడ్డి ఎఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సిబ్బంది .పట్టణ ప్రజలు డ్రైవర్లు సురక్ష పోలీసు కళాబృందం సభ్యులు డి.రాములు, బి.జగదీశ్, బాలరాజు AHTU, షి టీమ్ సభ్యులు,పాల్గొన్నారు.

# అంజయ్య ఆశయాలను సాధించాలి.

**–దబ్బికార్ మల్లేష్**

**–అంజయ్య చిత్రపటానికి పూలమాలవే శనివాళ్లు అర్పించిన సిఐటియు నాయకులు**

**మిర్యాలగూడ ప్రతినిధి// ఆగస్టు 01, (తరంగాలు)**

కామ్రేడ్ నకిరేకంటి అంజయ్య ఆశయాలను సాధించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సీఐటీయూ నాయకులు నకిరేకంటి అంజయ్య వర్ధంతి సభ నిర్వహించారు. అంజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజయ్య నిరంతరం కార్మికుల కోసం పోరాటాలు చేశారని, వారి హక్కులు, సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. హమాలీ కార్మికుడిగా ఎఫ్ సి ఐ లో హమాలీల ఐక్యతకు కృషి చేశారని చెప్పారు. కార్మికులను సంఘటితం చేసి సంఘాల నిర్మాణం కోసం ఆయన ఎంతో కృషి




చేశారని చెప్పారు. అదేవిధంగా సిపిఎం పార్టీ బలోపేతంకు కృషి చేశారన్నారు. కార్యకర్తలకు, కార్మికులకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం చేయటంలో తమ వంతు పాత్ర పోషించారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, గాదె పద్మ, పట్టణ కమిటీ వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డా. మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, బొచ్చు కోటిరెడ్డి, దేశిరాం నాయక్, కోడిరెక్క మల్లయ్య, గోవర్ధనా, అరుణ, ఊర్మిళ, పులమ్మ, రమేష్, బి ఎం నాయుడు, ఏసు, వజీర్, వెంకటయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఒక క్వింటా బియ్యం అందజేసిన పవన్ కళ్యాణ్

**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, ఆగస్టు 01, (తరంగాలు)**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండ (ఎస్టి కాలనీ)కి చెందిన గుగులోత్ బిచ్చ నాయక్–బద్రి దంపతుల రెండవ కుమార్తె గుగులోత్ స్వప్న వివాహం వరుడు బానోత్ నరేష్ తో శుక్రవారం జరిగింది. 10 సంవత్సరాల కిందట తల్లిని కోల్పోయిన స్వప్న తన తండ్రి గుగులోత్ బిచ్చ నాయక్ రోజువారి కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. ఆరు సంవత్సరాల కిందట పెద్ద కూతురు గుగులోత్ సంగీత కు వివాహం జరిపించాడు. తల్లి లేని పేదింటి ఆడబిడ్డ వివాహానికి తోచిన సహాయాన్ని అందించాలని కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు బాధవత్ పవన్ కళ్యాణ్ నాయక్ నీ కోరగా క్వింటా బియ్యాన్ని అందజేశారు.

